

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 113 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ మంగళవారం 3-12-2024 వెల: 5/రూ -




## రంగారెడ్డి జిల్లాలో
# ఘోర ప్రమాదం

**చిరు వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ, నలుగురు మృతి**

2లో

చేవెళ్ల డిసెంబర్ 02:(డైలీ రిపోర్ట్)::రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ - బీజాపూర్ రహదారి వద్ద దాదాపు 30 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి ఓ లారీ అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు మృతి చెందగా.. 10 మందికి పైగా గాయాలైనట్లు తెలుస్తోంది.



# బియ్యం దొంగల భరతం పడదాం !

## అక్రమాల కట్టడిపై మంత్రి వర్గ ఉపసంఘం

### సీఎం, డిప్యూటీ సీఎం భేటీలో నిర్ణయాలు

- అక్రమార్కులు, వారికి సహకరించిన వారి వివరాలు ఇవ్వండి
- కాకినాడ పోర్టు అధికారిగా ఐపీఎస్
- ఉన్నతాధికారులకు సీఎం ఆదేశం
- స్మగ్లింగ్‌పై సీనియర్ ఐపీఎస్‌తో కమిటీ
- వ్యవస్థీకృత నేరంగా బియ్యం అక్రమ రవాణా
- ఎగుమతి చేసిన కీలక వ్యక్తులపై చర్యలు
- వారి అక్రమాస్తులు కూడా స్వాధీనం

అమరావతి: రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు చకచకా రంగం సిద్ధమవుతోంది. ఈ దిశగా సోమవారం అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ సమావేశం... ఆ వెంటనే ఉన్నతస్థాయి అధికారులతో సీఎం సమీక్ష... అంతకుముందే మంత్రివర్గ ఉపసంఘం భేటీ! ఇలా ఒకే రోజు వరుస పరిణామాలు

2లో

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ



## సిద్దిపేట జిల్లాలో కోకాకోలా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

**వ్యాపార వృద్ధికి అనుకూల చర్యలు చేపడుతున్నామని వెల్లడి**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, కొండా సురేఖ**

తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.



## పెళ్లి పీటలెక్కనున్న
# సింధు

ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో వివాహం

24న హైదరాబాద్‌లో రిసెప్షన్

2లో



## తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై స్పెషల్ ఫోకస్

విభజన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాలు దూకుడు పెంచాయి.

# లేడీ కానిస్టేబుల్ హత్యలో ట్విస్ట్..



## వెలుగులోకి కొత్త కోణం

రంగారెడ్డిజిల్లా: ఇబ్రహీంపట్నంలో లేడీ కానిస్టేబుల్ హత్య సంచలనం రేపింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణిని సొంత తమ్ముడే హత్య చేశాడు.

2లో

## అమరావతి 2.0
# పనులు పరుగు

- అభివృద్ధి పనులకు 11 వేల కోట్లు
- కీలక ప్రాజెక్టులకు ఆర్థిక కేటాయింపులు
- ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు
- ట్రంక్ ఇన్‌ఫ్రా, వరదనీటి యాజమాన్యం, గ్రీనరీ పనుల కోసం 'పీఎంసీ' ఏర్పాటు
- నెలాఖరు నాటికి టెండర్లు : నారాయణ






# కెనడా వద్దంటోంది..

- తాత్కాలిక పర్మిట్లపై ఉన్న 50 లక్షల మంది భవిష్యత్ ప్రశ్నార్థకం
- వచ్చే ఏడాదితో ముగియనున్న పర్మిట్ల గడువు
- విద్యార్థులు గడువు పెంచుకునేందుకు చాన్స్

2లో

## తమిళనాట ఆగని
# విధ్వంసం



### తమిళనాట కొనసాగుతున్న తుఫాను బీభత్సం!

- కృష్ణగిరి జిల్లాలో 50 సెం.మీ. వర్షం
- చెరువు కట్టలు తెగి కొట్టుకుపోయిన వాహనాలు
- ధర్మపురి, సేలం, నామక్కల్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు
- తిరువణ్ణామలైలో విరిగిపడిన కొండచరియలు
- శిథిలాల నుంచి ఆరు మృతదేహాల వెలికితీత
- మరొకరి కోసం కొనసాగుతున్న గాలింపు

# రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

**చేవెళ్ల డిసెంబర్ 02:(డైలీ రిపోర్ట్)::** రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ – బీజాపూర్ రహదారి వద్ద దాదాపు 30 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి ఓ లారీ అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు మృతి చెందగా.. 10 మందికి పైగా గాయాలైనట్లు తెలుస్తోంది. స్థానికులు క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పలువురి పరిస్థితి విషమంగా ఉండగా.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దూసుకొస్తోన్న లారీని చూసిన వ్యాపారులు ఒక్కసారిగా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన అనంతరం లారీ చెట్టును ఢీకొని ఆగిపోగా.. డ్రైవర్ మాత్రం క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. లారీ వేగంగా ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో రహదారిపై భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

సిద్దిపేట: తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ తిమ్మాపూర్‌లో హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సీసీబీ) అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ సోమవారం ప్రారంభించారు. పరిశ్రమలో కలియతిరిగి పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. పరిశ్రమ ద్వారా వచ్చే ఉద్యోగాలతోపాటు పరోక్ష ఉపాధితో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

**పారిశ్రామిక వృద్ధి దిశగా చర్యలు**

హెచ్‌సీసీబీ పెట్టుబడులు ఈ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణ కలిసి సాగుతాయనే దానికి ఉదాహరణ అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పన ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల సమ్మిళిత వృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఈ గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీ ఉదాహరణ అని చెప్పారు. కగా.. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సీఈవో జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నీటి పైప్‌లైన్‌ను త్వరగా పూర్తి చేసిందని, తెలంగాణ పట్ల తమ నిబద్ధతను చాటుకుంటామని చెప్పారు. హెచ్‌సీసీబీ తెలంగాణలో రూ.3,798 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికిపైగా ఉపాధి అవకాశాలను కల్పించిందని పేర్కొన్నారు.

**కోకాకోలా ఫ్యాక్టరీ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

సిద్దిపేట(తెలంగాణ)లోని బండ తిమ్మాపూర్‌లో 'హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్' (%ఎజజదీ%) గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో పాటు.. హెచ్‌సీసీబీ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ మొదలైనవారు పాల్గొన్నారు. 49 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం రూ.2,091 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఇందులో రూ.1,409 కోట్లు ఇప్పటికే ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇది పూర్తయిన తరువాత 410 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇప్పటికే సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూడా ఓ హెచ్‌సీసీబీ కర్మాగారం ఉంది. మొత్తం మీద రాష్ట్రంలో హెచ్‌సీసీబీ తన ఉనికిని వేగంగా విస్తరిస్తోంది. హెచ్‌సీసీబీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా నిలుస్తోందనటానికి హెచ్‌సీసీబీ పెట్టుబడులు ఓ ఉదాహరణ. హెచ్‌సీసీబీని మేము అభినందిస్తున్నాము. తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి ఈ సంస్థ దోహదపడమే కాకుండా ఉద్యోగాలను కూడా సృష్టిస్తుందని అన్నారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ.. కంపెనీ వృద్ధి చెందే ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఫ్యాక్టరీ కార్యకలాపాలకు కావలసిన సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని అన్నారు.



## లేడీ కానిస్టేబుల్ హత్యలో ట్విస్ట్..

ఇది పరువు హత్య అని తొలుత భావించినప్పటికీ పోలీసుల ప్రాథమిక విచారణలో ఆస్తి గొడవలే హత్యకు కారణమని తెలుస్తోంది. రాయపోల్‌కు చెందిన శ్రీకాంత్,నాగమణిలు నవంబర్ ఒకటో తేదీన యాదగిరిగుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం హయత్‌నగర్‌లో నాగమణి, శ్రీకాంత్ నివాసం ఉంటున్నారు. నిన్న సెలవు కావడంతో నాగమణి తన సొంత గ్రామానికి వెళ్ళింది.నాగమణి స్కూటీపై డ్యూటీకి వెళుతుండగా వెంబడించిన తమ్ముడు పరమేష్ తొలుత ఆమెను కారుతో ఢీకొట్టి అనంతరం కొడవలితో మెడ నరికి చంపాడు.హత్య చేసిన పరమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆస్తి కోసమే అక్క నాగమణిని తమ్ముడు పరమేష్ చంపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. నాగమణికి తల్లిదండ్రులు లేకపోవడంతో అన్నీ తానే చూసుకున్నాడు పరమేష్. కాగా నాగమణికి ఇదివరకే వివాహమై విడాకులు కూడా అయ్యాయి. తమ వారసత్వ భూమిని మొదటి వివాహం తర్వాత నాగమణి తమ్ముడికి ఇచ్చేసింది. రెండవ భర్త శ్రీకాంత్‌ను ఇటీవలే కులాంతర వివాహం చేసుకున్న నాగమణి భూమిలో తనకు వాటా ఇవ్వాలని తమ్ముడిని మళ్లీ ఒత్తిడి చేసినట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన పరమేష్ నాగమణి స్కూటీపై వెళుతుండగా కారుతో ఢీకొట్టి అనంతరం కొడవలితో నరికి చంపాడు.

## బియ్యం దొంగల భరతం పడదాం !

వేగంగా జరిగాయి. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ రేషన్ బియ్యం ఎగుమతుల వెనుక ఉన్న కీలక వ్యక్తులను గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యం స్మగ్లింగ్‌తో అక్రమంగా ఆర్జించిన ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునే దిశగా దృష్టిసారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోమవారం మధ్యాహ్నం చంద్రబాబు నివాసానికి వచ్చిన పవన్ ఆయనతో గంటన్నర పాటు సమావేశమయ్యారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సమావేశంలో కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా జరుగుతున్న రేషన్ బియ్యం ఎగుమతుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు. రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు ఇప్పుడు రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం వంటి పోర్టులకు మారుతున్నట్లు వార్తలు వస్తుండటంతో అక్కడ కూడా తనిఖీలు పెంచాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టును ఇకపై రాష్ట్ర పోలీసుల పరిధిలోకి తేవాలని, అక్కడ ప్రత్యేకంగా ఒక పోర్టు పోలీస్ స్టేషన్ నెలకొల్పాలని తీర్మానించారు.

సీఎం చేతికి చిట్టా...

పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం చంద్రబాబు సీఎస్ నీరభ్ కుమార్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ అధిపతి మహేశ్‌చంద్ర లడ్డాతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపాల్సిందేనని ఆదేశించారు.

## తమిళనాట ఆగని విధ్వంసం

చెన్నై: ఫెంగల్ తుఫాను తీరం దాటిన తర్వాత కూడా తమిళనాడును అతలాకుతలం చేస్తోంది. కృష్ణగిరి జిల్లా ఊత్తాంగరై ప్రాంతంలో ఆదివారం 50 సెం.మీ.ల వర్షం కురిసింది. దీంతో ఎక్కూరు అమ్మన్ చెరువు కట్టలు తెగి దిగువకు వరద పోటెత్తి, రహదారి పక్కన నిలిపిన వ్యాన్లు, కార్లు కొట్టుకుపోయాయి. ధర్మపురి, సేలం, నామక్కల్ జిల్లాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. ధర్మపురి జిల్లా అన్నై సత్యానగర్, ఆవిన్ నగర్, నంది నగర్ ప్రాంతాల్లో నివాసాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. విల్లుపురం జిల్లాలో తెన్‌పెన్నై, కోరైయారు వాగులు ఉధృతంగా ప్రవహించి నాలుగు గ్రామాలను దీవులుగా మార్చాయి. వరద బాధిత జిల్లాల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పర్యటించారు. బాధితులకు ఆహారపానీయాలు, దుప్పట్లు, వస్త్రాలు తదితరాలను అదజేశారు. మరోవైపు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి క్రమంగా కోలుకుంటోంది. సోమవారం సాయంత్రానికి కొన్ని ప్రాంతాల్లో వరదనీరు తగ్గుముఖం పట్టింది. తమిళనాడులోని సుప్రసిద్ధ శైవక్షేత్రం తిరువణ్ణామలైలో కొండచరియలు విరిగి పడడంతో దంపతులు సహా ఏడుగురు శిథిలాల కింద చిక్కుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరువణ్ణామలైలో కుండపోతగా వర్షం కురిసింది. సాయంత్రం 4.30 గంటలకు కార్తీక దీపోత్సవం సందర్భంగా అరుణాచలంపై 2,668 అడుగుల ఎత్తున మహాదీపాన్ని వెలిగించే శిఖర భాగం నుంచి హఠాత్తుగా బండరాళ్లు, మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. ఓ ఇంటిపై పెద్ద బండలు, మట్టిపెళ్లలు భారీగా పడ్డాయి. ఆ ఇంట్లో చిక్కుకుపోయిన రాజ్‌కుమార్(32), ఆయన భార్య మీనా(26), పిల్లలు గౌతమ్(9), ఇనియా(7), బంధువుల పిల్లలు మహా(12), వినోదిని(14), రమ్య(12) కోసం అధికారులు గాలింపు చేపట్టి ఆరు మృతదేహాలను వెలికితీశారు. మరొక చిన్నారి కోసం గాలింపు కొనసాగుతోంది.

## తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై స్పెషల్ ఫోకస్

అమరావతి: విభజన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు శాంతికుమారి, నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఇవాళ(సోమవారం) సమావేశం అయ్యారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలపై ఏపీలో తొలిసారిగా సీఎస్‌లు భేటీ అయ్యారు. అధికారుల కమిటీ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. ఏపీ – తెలంగాణా సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశం జరిగింది. విభజన చట్టంలోని 9.10 షెడ్యూలు సంస్థల ఆస్తుల పంపకాలపై సీఎస్‌ల కమిటీ చర్చించారు. విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల పరస్పర మార్పిడి, వృత్తి పన్ను పంపకంపై అధికారుల కమిటీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రూ. 861కోట్ల లేబర్ సెస్‌ను ఏపీ, తెలంగాణ మధ్య విభజనకు నిర్ణయించారు. ఏపీకి అదనంగా చెల్లించిన ఎక్సైజ్ టాక్స్ రూ.81 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధం కోసం జాయింట్ కమిటీ ఇరురాష్ట్రాల పోలీసు, ఎక్సైజ్ శాఖలతో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. రెండు, మూడు అంశాల్లో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అగ్రిమెంటుకు నిర్ణయించారు. మిగిలిన అంశాలపై మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకోవాలని భావించారు.



## 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న పోలీసు అధికారులు

**శంకర్‌పల్లి డిసెంబర్ 02:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడలోని కెఎల్ఎన్ ఉత్సవ్ ఫామ్ హౌస్ నందు 2002 బ్యాచ్ కి చెందిన మహిళా పోలీస్ ఆఫీసర్స్ 22 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భముగా బ్యాచ్ స్నేహితులందరూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పోలీస్ ఉద్యోగంలో బిజీగా ఉండే తాము ఒకే చోట అందరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 22 సంవత్సరాల క్రితం అనంతపూర్ ట్రైనింగ్ లో పరిచయాలు అప్పటి తీపి గుర్తులను గుర్తుచేసుకొని దినమంతా ఆనందంగా గడిపారు. అప్పట్లో పోలీస్ డ్యూటీలోకి అమ్మాయిలు రావాలంటే భయపడేవాళ్లు. ప్రస్తుతం చాలా మంది అమ్మాయిలు పోలీస్ ఉద్యోగంలో చేరటానికి ఆసక్తి చూపుతున్నారని గుర్తు చేశారు. చిన్న వయసులో పోలీస్ ప్రభుత్వ ఉద్యోగం రావడం ప్రజాసేవలో భాగస్వాములు అవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు. అటు పోలీసు ఉద్యోగంలో ఇటు ఫ్యామిలీలో తమ పాత్ర పోషిస్తూ 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని 23వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న స్నేహితులందరికీ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పెళ్లి పీటలెక్కనున్న సింధు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ మహారాణి పూసర్ల వెంకట (పీవీ) సింధు త్వరలో పారాణితో ముస్తాబుకానుంది. ఆమె పెళ్లి బాజాకు మూహూర్తం కూడా ఖరారైంది. ఈ నెల 22న ఉదయ్‌పూర్ (రాజస్తాన్)లో అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జరుగనుంది. రెండేళ్ల తర్వాత సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ ట్రోఫీతో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఆమె నవ వధువుగా పెళ్లి పీటలెక్కబోతోంది. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్తసాయితో ఏడడుగులు నడిచేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరుడు వెంకట దత్తసాయి 'పొసిడెక్స్ టెక్నాలజీస్' సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇది పెద్దలు కుదిర్చిన వివాహం. వధూవరుల కుటుంబాలకు ఇదివరకే పరిచయముంది. తాజా పరిణయంతో ఇరు కుటుంబాలు బంధువులు కానున్నారు. పెళ్లి వార్తను సింధు తండ్రి పీవీ రమణ ధ్రువీకరించారు. 'ఇరు కుటుంబాలు కలసి నెల క్రితమే పెళ్లి ముహూర్తాన్ని ఖాయం చేశాం. వచ్చే జనవరి నుంచి సింధుకు బిజీ షెడ్యూల్ ఉండటంతో అందుబాటులో ఉన్న ఈ నెలలోనే వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నాం. పెళ్లి వేడుకను ఉదయ్‌పూర్‌లో నిర్వహిస్తాం. ఈనెల 24న హైదరాబాద్‌లో రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తాం. పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాలు ఈ నెల 20 నుంచి జరుగుతాయి' అని రమణ వెల్లడించారు. భారత బ్యాడ్మింటన్‌లో తారాస్థాయి చేరుకున్న సింధు ఖాతాలో ఐదు ప్రపంచ చాంపియన్‌షిప్ పతకాలు, రెండు వరుస ఒలింపిక్స్ పతకాలు ఉన్నాయి. సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం... 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించింది. 2019 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన సింధు... 2017, 2018లలో రజతం, 2013, 2014లలో కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. కామన్వెల్త్ క్రీడల్లో మరో ఐదు పతకాలు గెలుచుకుంది.

## రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ – బీజాపూర్ రహదారి వద్ద దాదాపు 30 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి ఓ లారీ అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు మృతి చెందగా.. 10 మందికి పైగా గాయాలైనట్లు తెలుస్తోంది. స్థానికులు క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పలువురి పరిస్థితి విషమంగా ఉండగా.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దూసుకొస్తోన్న లారీని చూసిన వ్యాపారులు ఒక్కసారిగా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన అనంతరం లారీ చెట్టును ఢీకొని ఆగిపోగా.. డ్రైవర్ మాత్రం క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. లారీ వేగంగా ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో రహదారిపై భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కెనడా వద్దంటోంది..

న్యూఢిల్లీ: తాత్కాలిక పర్మిట్లపై కెనడాలో ఉంటున్న లక్షలాది మంది భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వలస విధానంలో కొత్త పాలసీలు తీసుకొచ్చిన నేపథ్యంలో వారిని దేశంలో కొనసాగనిస్తారా? లేదా.. అవన్నీ రద్దవుతాయా? అనే దానిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వచ్చే ఏడాది ఆఖరుకు సుమారు 50 లక్షల తాత్కాలిక పర్మిట్లకు గడువు తీరిపోతోంది. ఇందులో వర్క్ పర్మిట్‌పై, స్టడీ పర్మిట్‌పై ఉన్న వారితో పాటు శరణార్థులు కూడా ఉన్నారు. కెనడా ప్రస్తుత పరిస్థితుల్లో వీరందరికీ మళ్లీ పర్మిట్లు కొనసాగించే పరిస్థితి కనిపించడంలేదు. వలస వచ్చిన వారు స్వచ్ఛందంగా తిరిగి వెళ్లిపోతారని కెనడా ప్రభుత్వం కూడా భావిస్తోంది. ఇదే విషయాన్ని కామన్ ఇమిగ్రేషన్ కమిటీ సమావేశంలో ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ కూడా తెలిపారు. గత వారం జరిగిన ఆ సమావేశంలో కన్జర్వేటివ్ ఎంపీ టామ్ కిమియెక్ ఈ అంశాన్ని లేవనెత్తారు.తాత్కాలిక పర్మిట్స్‌పై ఉన్న సుమారు 49 లక్షల మందిని అవసరమైతే దేశం నుంచి పంపించడానికి సిద్ధంగా ఉన్నారా? అని ఆ ఎంపీ ప్రశ్నించారు.




## గజ్వేల్ లో రేవంత్ రెడ్డి పర్యటన...

# కోకాకోలా ప్లాంట్ ప్రారంభం







**సీఎంకు హెలిప్యాడ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో ఘన స్వాగతం పలికిన నీలం మధు**

**సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో ఫ్యాక్టరీని ప్రారంభించిన సీఎం**

**ప్లాంట్ అంతా కలియదిరిగిన ముఖ్యమంత్రి**

**కూల్ డ్రింక్ తయారీ వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం**

**సంగారెడ్డి బ్యూరో /గజ్వేల్, డిసెంబర్ 2 (డైలీ రిపోర్ట్):** గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజేస్ పరిశ్రమకు చెందిన అవిన్యా బెవరేజెస్ ఫాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంకు నీలం మధు తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారిగా ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆయన సోమవారం నాడు సిద్ది పేట జిల్లాలో కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఇందుకోసం ఆయన మాజీ సీఎం నియోజకవర్గంలో పర్యటించారు. పరిశ్రమను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ హైదరాబాద్ కు తిరుగు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి, సిద్ధిపేట డీసీసీ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ ఇంచార్జి రాజీ రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి,సిద్దిపేట ఇంచార్జి హరికృష్ణ, మెదక్ గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి,చక్రధర్ గౌడ్,చిట్టి దేవేందర్ రెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కోకాకోలా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలేంటి

**స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడానికి ఎలాంటి చర్యలు చేపట్టారు.**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నలకు బదులిచ్చిన కేంద్ర మంత్రులు..**



**దిల్లీ / ఏలూరు, డైలీ రిపోర్ట్ డిసెంబరు, 02 :** శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం రాష్ట్రానికి సంబంధిన ప్రయోజనాలపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర సహాయ మంత్రులు బదులిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం విద్యా సంస్థల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి ముఖ్యంగా ఏలూరు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలను పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరణ కోరడం జరిగింది.దీనికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి బదులిస్తూ ఏపీలో మొత్తం 45,032 పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థలకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.7,480.21 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కలిపి మొత్తం రూ.8,557.21 కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేసినట్లు మంత్రి బదులిచ్చారు.అలాగే ఏలూరు జిల్లాలో 1803 పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలకు గాను 1275 విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదించగా రూ.462.36 కోట్లు కేటాయించడం జరిగిందని, దీనిలో రూ.310.46 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. విద్య అనేది రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో భాగం కాబట్టి సమగ్ర శిక్ష అభియాన్ కింద, స్కీమ్ నిబంధనల ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పన, విద్యాసంస్థల బలోపేతానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

- స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడానికి ఎలాంటి చర్యలు చేపట్టారు.
- లోక్ సభలో మరో ప్రశ్న సంధించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- బదులిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి .

ఆంధ్రప్రదేశ్‌తో సహా ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు, ప్రత్యేకించి ప్రారంభకులకు అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు డీమ్యాట్ ఖాతాల ద్వారా వ్యాపారం చేయాలని, అక్టోబర్ 2024 నాటికి, డిపాజిటరీలలో దేశం మొత్తం 11.82 కోట్ల మంది ప్రత్యేక డీమ్యాట్ ఖాతాదారులు నమోదు చేసుకున్నారని, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) మరియు అనేక ఇతర మార్కెట్ మధ్యవర్తిత్వ సంస్థల ద్వారా పెట్టుబడిదారులకు అవగాహన పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, ఇంకా అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇండియా (AMFI)తో పాటు సంబంధిత అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు (AMCలు) కూడా పెట్టుబడిదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారు.ప్రాథమిక పెట్టుబడి సూత్రాలు, ఉత్పత్తి లక్షణాలు, రిస్కులు, పెట్టుబడిదారుల హక్కులు, బాధ్యతలు, పెట్టుబడి స్కీములకు సంబంధించిన వివిధ అంశాలను హిందీ, ఇంగ్లీషుతో పాటు వివిధ ప్రాంతీయ భాషలలో ఉచితంగా ఆన్లైన్ లో అందుబాటులో వచ్చినట్లు మంత్రి సమాధానం ఇచ్చారు.ఏపీలో 41,15,419, ఏలూరు జిల్లాలో 88,784 మంది డీ మ్యాట్ ఖాతాదారులు ఉన్నారని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఏపీలో 482 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా 20,097 మంది పాల్గొన్నారు మంత్రి సమాధానం ఇచ్చారు.



## బి సి లకు రిజర్వేషన్ లు 50 శాతం పెంచి ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయాలని బి సి డెడికేటెడ్ కమిషన్‌కి సంగారెడ్డి బి సి ఐక్య వేదిక ప్రతినిధుల వినతి

**సంగారెడ్డి: (డైలీ రిపోర్ట్) 2డిసెంబర్:** బి సి ల రిజర్వేషన్ ల పై బహిరంగ విచారణ కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రం వచ్చిన వెనుక బడి న తరగతు ల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ గారిని కలిసి న బి సి ఐక్య వేదిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు ఈ సందర్భంగా. మాట్లాడుతూ జనాభాలో ఏబై శాతం పై గ ఉన్నప్పటికి రాజకీయ రిజర్వేషన్ లలో వెనుక బడి ఉన్నామని త్వరలో జరుగబోయే స్థానిక ప్రభుత్వల ఎన్నికలు అయిన పంచాయతీ లు మున్సిపాలిటీలు. ఇతర చట్ట సభలలో బి సి లకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించి, బి సి రిజర్వేషన్ లను ఏ బి సి డి లు గా వర్గీకరణ చేసి రాజకీయ ప్రతి నిధ్యం లేని బి సి కులాలకు రిజర్వేషన్ లు కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వనికి సమగ్ర నివేదిక ఇవ్వాలని. వినతిపత్రం లో కోరిన బి సి ఐక్య వేదిక ప్రతి నిధులు వెంకట హరి హార కిషన్, మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు అంబదాస్, కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, లింగ బలిజ సమాజం మల్లికార్జున్ పాటిల్, వీర శైవ లింగాయత్ నాయకులు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచెయ్యాలి

**సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలి..**





**(డైలీ రిపోర్ట్) 2డిసెంబర్:** నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించటానికి వచ్చిన పోలీస్ కానిస్టేబుల్స్ కు దిశానిర్దేశం చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్... మహబూబాబాద్, డిసెంబర్ 02 (డైలీ రిపోర్ట్): ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ దిశానిర్దేశం చేశారు. మహబూబాబాద్ జిల్లా నుండి 96 సివిల్, 46 ఏఆర్ కలిపి మొత్తం 142 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాల్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగి బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ..ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐలు అనిల్, సోములు,నాగేశ్వర్రావు, ఆర్ఎస్ఐ శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

### 6 గ్యారంటీలు అమలు చేయలేదు: చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

**శంకర్‌పల్లి డిసెంబర్ 02:(డైలీ రిపోర్ట్):** కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడా అమలు చేయలేదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కమిటీ (దిశ) సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లిలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసగిస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రజలే కాంగ్రెస్ కు ఘోరి కడతారని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేక పోయిందని మండిపడ్డారు. ఏడాది పాలనలో ఏం చేశారని విజయోత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. రైతుభరోసా, తులం బంగారం, రూ. 4 వేల పెన్షన్ ఏమయ్యాయని నిలదీశారు. మహిళలకు నెలకు రూ. 2,500 సాయం చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఇప్పటివరకు ఒక్కొరికి రూ.27,500 ప్రభుత్వం బాకీ పడిందని వివరించారు. హామీలను అమలుచేయకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని క్షమించరని హెచ్చరించారు. హామీల అమలుపై కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలని కోరారు. మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు ఇవ్వకుండా నగర వాసులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. కార్వాన్, యాకూత్ పుర నియోజకవర్గంలోని మైనార్టీలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయిస్తే, స్థానికంగా పట్టణంలో నివసించే నిరుపేద మైనార్టీలు ఇండ్లు లేకుండా ఏం కావాలని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, నాయకులు బయన్న, రాజ్ కుమార్, కిషన్ నాయక్, బాబు నాయక్ ఉన్నారు.

## వేలకు వేలు ఫీజు తీసుకుంటూ

# మా పిల్లలని కొడతారా

### ప్రిన్సిపాల్‌ను నీలదీసిన విద్యార్థి తల్లిదండ్రులు

- మరొక సారి కొట్టనని ఎస్ఐకి లేఖ వ్రాసిచ్చిన ప్రిన్సిపాల్
- వేలకు వెలు ఫీజు తీసుకుంటూ మా పిల్లల్ని కొట్టడం న్యాయమైనా
- హెూంవర్క్ చేయకపోతే పిల్లల్ని మందలించాలి
- ఇలా గొడ్డును బాదినట్టు కొడతారా





**డిసెంబర్,02 డైలీ రిపోర్ట్ వట్ పల్లి :** హెూం వర్క్ చేయలేదని విద్యార్థిని ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వట్‌పల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో చిల్వర గ్రామానికి చెందిన నవీన్ ఏడవ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో ఇచ్చిన హెూం వర్క్ చేయలేదని ఆ విద్యార్థిని ప్రశ్నించడంతో ఆ విద్యార్థి ఇచ్చిన సమాధానానికి ప్రిన్సిపాల్ షేక్ ఆహ్మద్ సంతృప్తి చెందకుండా పాఠశాల ఆవరణలోని చెట్టుకు కోదండం వేసి శిక్ష విధించారు. ఈ సంఘటన గత రెండు రోజుల క్రితం జరిగింది. విద్యార్థి ఇంటికి వెళ్లిన తర్వాత తనను కొట్టిన విషయాన్ని తెలియజేయడంతో ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఫోన్ చేసిన ప్రిన్సిపాల్ స్పందించపోవడంతో సోమవారం విద్యార్థి తల్లిదండ్రులు వచ్చి ప్రిన్సిపాల్‌ను నీలదీశారు. ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ విఠల్‌తో పాటు కానిస్టేబుల్‌లు వచ్చి తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. ప్రిన్సిపాల్ కూడా జరిగిన సంఘటనకు విచారాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరకుండా జాగ్రత్త పడతానని, ఏ ఒక్క విద్యార్థిని కూడా కొట్టనని ఎస్ఐకి ప్రిన్సిపాల్ షేక్ ఆహ్మద్ లిఖిత పూర్వకంగా లేక వ్రాసి ఇచ్చారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707